తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
24 జూలై 2024
పేజీలు : 08
Follow :



# డ్రైనేజీ సమస్య తీరేది ఎప్పుడో..!

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- చెత్త చెదారంతో పేరుకుపోయిన మోరి
- సక్రమంగా వెలుగని ఎల్ఈడి బల్బులు
- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో





కొల్చారం జూలై 23 (జనం సాక్షి)
కొల్చారం మండల కేంద్రంలోని పారిశుధ్యం పడకేసింది. వర్షాకాలం కావడంతో పరిసరాలు పిచ్చి మొక్కలు పెరిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుంది. దోమలు స్వైర విహారం చేస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అధికారులు మురికి కాలువలు శుభ్రం చేయించడంతోపాటు, పరిసరాల పరిశుభ్రత చేయాలని, దోమల మందు స్ప్రే చేయడంతో పాటు, వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# దేశ అభివృద్ధికి పెద్దపీట కేంద్ర బడ్జెట్

## బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్



మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)
భారతదేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా 48.21 లక్షల కోట్లతో కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ ను రూపొందించడం జరిగిందని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ అన్నారు. గత పదేళ్ళలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, ఈ అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉందని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామాలలో అభివృద్ధి, మౌళిక వసతుల నిర్మాణానికి 2.66 లక్షల కోట్లతో కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్-బెంగళూర్ కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించడం చాలా ఆనందంగా ఉందని బండారి శాంతికుమార్ హర్షం వ్యక్తం చేశారు. భారతదేశ అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ బడ్జెట్ ను ప్రవేశపెట్టడంతో దేశ ప్రజలందరూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారని ఆయన అన్నారు. పట్టణాభివృద్ధి, వ్యవసాయ, మానవ వనరుల అభివృద్ధికి ఈ బడ్జెట్ అధిక ప్రాధాన్యతను ఇచ్చిందని బండారి శాంతికుమార్ స్పష్టం చేశారు.



## శనిగరం గ్రామంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

### పాఠశాలలో ఇబ్బందులను అడిగి తెలుసుకున్న కలెక్టర్

కోహెడ జూలై 23 (జనంసాక్షి):
మండలంలోని శనిగరం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించారు. కలెక్టర్ ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల వసతులను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి గదిని సందర్శించారు. అదే సమయంలో ఇంగ్లీష్ క్లాస్ జరుగుతుండడంతో విద్యార్థులను వారికి ఇంగ్లీష్ భాష గూర్చి అడిగి తెలుసుకున్నారు. సక్రమంగా రావాలంటే ప్రతిరోజు భాషను మాట్లాడాలని విద్యార్థులకు సూచించారు. ఇంగ్లీష్ భాషాంశాల యొక్క పరిమితిని తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ అన్నారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలో మరుగుదొడ్లు, అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి అయినా కానీ బిల్లులు రాలేదనే కారణంతో కాంట్రాక్టర్ వాటికి తాళం వేసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ కలెక్టర్ కు విన్నవించగా వారితో మాట్లాడి తెరిపిస్తానని కలెక్టర్ అన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సైతం సందర్శించారు. అంగన్వాడి సెంటర్‌లో శ్రీ హర్షిని అనే చిన్నారితో అక్షరాలు దిద్దించారు. చిన్నారులు ఉత్సాహంగా ఏబిసిడిలు చెప్పడం,రాయడం 5లో..

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేశ్ పాండే




సంగారెడ్డి ప్రతినిధి, జూలై 23 (జనంసాక్షి)
అమ్మవారి దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే అన్నారు. సదాశివపేటలోని సిద్దాపూర్ కాలనీలోపోచమ్మ తల్లికి బోనాలు పండుగ, జాతర మహోత్సవం నిర్వహించారు. ఈ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురవాలని పంటలు బాగా పండాలని కోరుకున్నట్లు చెప్పారు. కొన్ని రోజుల క్రితం పోచమ్మ గుడిని ధ్వంసం చేసినప్పటికీని ఇక్కడ బోనాలు తీయొద్దు అని రెండు వర్గాల వారీగా విభేదాలు రావడంతో ఎమ్మార్వో తహసిల్దార్, సీఐతో మాట్లాడి బోనాల పండుగ నిర్వహించేట్లు చూడడం జరిగిందన్నారు. ఆషాఢ మాసంలో ప్రతి ఒక్కరూ అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారని అన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక మన బోనాల పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు ఓడెల మాణిక్యరావు, శ్రీనివాస్, సుధాకర్, శ్రీశైలం, రాజశేఖర్, శివ కుమార్, సదాశివపేట్ పట్టణవాసులు పాల్గొన్నారు.

# మొక్కల పరిరక్షణ అందరి బాధ్యత

## మొక్కలను తల్లితో సమానంగా చూసుకోవాలి

## జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి బ్యూరో జూలై 23 (జనంసాక్షి)
వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. చెట్లు లేకపోతే భవిష్యత్తులో దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రకృతిని పరిరక్షించు కునేందుకు అందరూ ముందుకు రావాలి. వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మొక్కలు నాటారు. చెట్లు ఉంటే వర్షాలు పుష్కలంగా కురుస్తాయన్న విషయాన్ని గ్రహిస్తే భవిష్యత్తు తరాలకు మనం మంచి చేసిన వాళ్లమవుతామని పేర్కొన్నారు. 5లో..

# ప్రమాదమని తెలిసిన తప్పని ప్రయాణం

## ఓవర్ లోడుతో కుంగినా రోడ్లు పట్టించుకోని అధికారులు

ఉప్పునుంతల జూలై 23 (జనం సాక్షి)
ప్రమాదమని తెలిసినా తప్పని ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు అని మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్త రవీందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని మొల్గర గ్రామ సమీపంలో



పీఏసీఎస్ గోదాము సమీపంలో ఆర్ అండ్‌బి రోడ్డు కుంగిపోయి వర్షపు నీళ్ళు మల్లుకొని ప్రయాణికులకు ద్విచక్ర వాహనాలకు చాలా ఇబ్బందిగా ఉన్నది. గత కొన్ని రోజుల క్రితం నుండి ఓవర్ లోడ్‌తో వెళుతున్న ఇసుక టిప్పర్లు అనునిత్యం ప్రయాణించడంతో రోడ్డు పూర్తిగా కుంగిపోయినది. వర్షాలు రావడంతో నీళ్లు మల్లుకొని గుంతలు ఏర్పాడి ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉన్నది. రోడ్డు మీద వచ్చి పోయేప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు దీనిపై చొరవ చూపి తాత్కాలికంగా ప్రజలు వాహనాలు వచ్చి పోయే విధంగా చూడాలని తెలిపారు.



## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేయూత

**పెబ్బేరు జూలై 23 (జనం సాక్షి)**

పెబ్బేరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక డివై ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ పెరుమాళ్ళ భాస్కర్ కు 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. మంగళవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులు వనపర్తి పట్టణంలో చికిత్స పొందుతున్న పి.భాస్కర్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఇటివల పెబ్బేరులో జరిగిన రైతు సంబరాల్లో వార్త సేకరణలో భాగంగా వాహనం పై నుండి ప్రమాదవశాత్తు కింద పడడంతో మోకాలు భాగంలో ఎముక పెరిగింది. మానవతా దృక్పథంతో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి బాలవర్ధన్ ఆదేశం మేరకు సభ్యులు తోచిన విధంగా వైద్యానికి ఉపయోగపడుతుందని 12 వేలు నగదు జమ చేసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఎన్ శ్రీనివాసులు, ఎం చిరంజీవి, ఎస్ పరుశురాం, రాజేంద్రప్రసాద్, అతీఖ్ పాషా, ఎం రాములు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీశైలం

**శ్రీరంగాపూర్ జూలై 23 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండలం భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా బి శ్రీశైలం రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు దేవాలయానికి వెళ్లే హరితహారంలో భాగంగా రోడ్డు వెంబడి చెట్లు నాటడం జరిగింది. తర్వాత స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లుని అలాగే ఎమ్మార్వోని మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ సన్మానించరు. తర్వాత మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశం స్థానికఎన్నికల్లో ప్రతి గ్రామం నుంచి భారతీయ జనతా పార్టీ తరఫున సర్పంచులు గాని ఎంపిటిసిలు గాని పోటీ చేసి స్థానికంలో సంస్థలో ఎన్నికల్లో గెలుపొందాలని అలాగే భారతీయ జనతా పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని అలాగే ప్రధానమంత్రి శ్రీనరేంద్ర మోడీ పథకాలు అన్నింటిని కూడా ప్రతి గడపకు చేరవేయాలని శ్రీశైలం సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నలవోతుల విష్ణువర్ధన్ మాజీ మండల అధ్యక్షుడు వెంకటస్వామి భాజపా సీనియర్ నాయకులు జగదీశ్వరయ్య మేకల రాముడు మండల కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రాజు, మండల ఓబీసీ అధ్యక్షుడు జానీ, మాజీ ఎంపీటీసీ సేరిపల్లె ఎల్ల స్వామి, మండల ఐటీ సెల్ కన్వీనర్ విరాట్, మధు, మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుక్కపోయిన 102 అంబులెన్స్

**మల్దకల్ జూలై 23 (జనం సాక్షి)**



మండలంలోని పవన్ పల్లి మంగంపేట గ్రామానికి బీటు రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోవడం వల్ల జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని మంగపేట గ్రామంలో రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా మారింది. దీంతో ఆశ వర్కర్ ప్రెగ్నెన్సీ వాళ్లను గవర్నమెంట్ హాస్పటల్ కొరకై తీసుకు వెళ్లడానికి 102 అంబులెన్స్‌ని పిలవగా రోడ్డు మధ్యలోనే ఇరుకపోవడం జరిగింది. దీంతో ఆశ వర్కర్ దగ్గర ఉండి జెసిబిని పిలిపించుకొని 102 అంబులెన్స్‌ను బయటికి లాగడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల బలోపేతం చేయడమే బీజేపీ ధ్యేయం

### బీజేపీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి

**మల్దకల్ జూలై 23 (జనంసాక్షి)**

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి ప్రధాన ధ్యేయమని జిల్లా బిజెపి అధ్యక్షులు ఎస్ రామచంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బిజెపి మండల మండల అధ్యక్షులు పాలాయి రాముడు ఏర్పాటుచేసిన బిజెపి కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్థానిక సంస్థలకు పెద్ద పీట వేశారని,గత కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంతకాలం ప్రతి వ్యక్తికి కనీసం 180 రూపాయల కూడా ఇచ్చే పరిస్థితి లేకుండానే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2014 నుండి పెంచుతూ500 % పెంచి ప్రతి వ్యక్తికి ఇప్పుడు 900 రూపాయలకు చేరువైందని,గ్రామాలలో అభివృద్ధి జరుగుతుంది మోడీజీ యొక్క సంకల్పంతో అభివృద్ధి చెందిందని ఉదాహరణకు చూస్తే గ్రామాలలో వేసే సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ప్రధానమంత్రి ఆవాజి యోజన కింద ఇండ్లు, గ్రామీణ ఉపాధి హామీ నిధులు పెంపు, సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలు గ్రామపంచాయతీలకు, మండల, జిల్లా పరిషత్తులకు, మున్సిపాలిటీల కు ఎన్నో నిధులు ఇచ్చి స్థానిక సంస్థలను ఆదుకున్నాడని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల్లో భారతీయ జనతా పార్టీకి పెద్ద ఎత్తున మద్దతు తెలిపి జిల్లాలో మెజార్టీ గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్‌కు బిజెపి అభ్యర్థులు గెలిపిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ



సర్పంచ్ దామా నాగరాజు,సీనియర్ నాయకులు శేషంపల్లి జనార్దన్ రెడ్డి,మండల పదాధికారులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు,కిసాన్ మోర్చా అధ్యక్షులు దర్శల్లి, మైనారిటీ మోర్చా అధ్యక్షులు ఖాజ మైనుద్దీన్, రెడ్డెప్ప,వీరన్న గౌడ్ వివిధ మోర్చా మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో వివక్షకు గురైన తెలంగాణ

### కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి ):**

కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా బీజేపీ ప్రభుత్వం వివక్షకు గురించేసిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ ఎండి సలీం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కేంద్రం ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపింద న్నారు. ఇది తెలంగాణకు చీకటి రోజు న్నారు. దేశానికి పెద్దన్నగా వ్యవహరించి తెలంగాణ అభివృద్ధికి కు నిధులు మంజూరు చేయాలని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు దేశ ప్రధానిని,కేంద్ర మంత్రులను కలిసి కోరిన పట్టించుకోలేదన్నారు. తెలంగాణలో ముఖ్యంగా ఐటిరంగాన్ని మరింత అభివృద్ధి చేస్తూ



తెలంగాణకు ఐటిఐఆర్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని కోరినా కేటాయింపు చేయలేదన్నరు. వెనుకబడిన ఈ ప్రాంత అభివృద్ధికి కోసమై పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణానికి జాతీయ హోదా కింద నిధులు ఇవ్వలేదని,కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్ ఏర్పాటుపై బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు చేయకపోవడం దారుణమన్నారు. రెండు రాష్ట్రాలు ఒకే సారి ఏర్పాటు జరిగిన ఆంధ్రకు నిధుల వరద పారించి, తెలంగాణకు మొండి చేయి చూపిందన్నారు. విభజన హామీలకింద ఆంధ్ర కు 15వేల కోట్ల రూపాయలు, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి అదనంగా సుమారుగా పన్నెండు వందల కోట్లు కేటాయించిన, తెలంగాణ కు మాత్రం ఒక్క రూపాయయి కూడా కేటాయించలేదన్నరు. గడిచిన పదేళ్లలో ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు ఒక్క రూపాయి కేటాయించని ఇదే నరేంద్రమోదీ ప్రభుత్వం,ఎక్కడ తన ప్రభుత్వం కూలిపోతుందనే భయంతో ఆ రాష్ట్రలకు నిధుల వరద పారించారని విమర్శించారు. 17ఎంపి లకుగాను 8మంది బీజేపీ ఎంపిలను తెలంగాణ ప్రజలు గెలిపిస్తే, తెలంగాణ కు నిధులు తీసుకోని రాలేకపోయినా 8మంది బిజెపి అసమర్థత ఎంపి లు,ఆపార్టీ నాయకులు, తెలంగాణ లో ఏమొఖం పెట్టుకొని తిరుగుతారన్నారు. కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరగడంతో బీజేపీకి ఓటు వేసి తప్పు చేశామనే భావన ప్రజల్లో కనిపిస్తుందన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిందే

- ఓబిసి మండల అధ్యక్షులు సంగోజు బ్రహ్మచారి
- మండల పార్టీ అధ్యక్షులు ఓర్సు ఆంజనేయులు డిమాండ్

**కల్వకుర్తి జూలై 23 (జనం సాక్షి)**

కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఉరుకొండ మండలంలోని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో ఊర్కొండ మండల తాహసిల్దార్‌కు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పెరుమీద ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఎమ్మార్వోకు ఓబీసీ మండల అధ్యక్షులు సంగోజు బ్రహ్మచారి



ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఓర్సు ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో బాగంగా కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ పెరుతో మీరు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు అవుతున్నా ఇచ్చిన హామీలకు దిక్కులేదని ఋణ మాఫీ పేరుతో రైతులను మోసం చేసేందుకు మరొక్కసారి ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు. వెంటనే రైతులకు రైతు భరోసా చెల్లించాలని కోరారు. అదే విధంగా ప్రధాన మంత్రి ఫసల్ భీమా ను రైతులకు వర్తించేలా చెయ్యాలని ఆలస్యమైతే కటాఫ్ టైమ్ ఐపోతుంది అని కాబట్టి ఆగస్టు 15వరకే పంటల బీమా కటఫ్ టైమ్ ఉంది కాబట్టి తొందరగా పంట సర్వే చేయించి భీమా అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శివ, బీజేవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు శివ శంకర్, బీజేవైయం మండల అధ్యక్షులు గణేష్, భూత్ అధ్యక్షులు లక్ష్మణ్,పయ్యావుల శ్రీకాంత్, ఆవుల ముత్యాలు, జంగయ్య, మరియు సందీప్, గోపి, కొమ్ము శ్రీను, బండి మల్లేష్, లక్ష్మణ్ కుమార్, కిట్టు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

**శ్రీరంగాపూర్ 23 జూలై (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు పనిచేసిన ఉపాధ్యాయులు బదిలీపరంగా వేరే పాఠశాలకు వెళ్లినందుకు కొత్తగా వచ్చిన హెచ్ఎం శివ శంకర్ సార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ స్కూల్



నుంచిచంద్రయ్య తిమ్మప్ప. శ్వేత ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయులు మోహన్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి వారిని శాలువా పూలదండలతో సన్మానించారు. స్కూల్ విద్యార్థులుకు టీచర్లు మంచి బోధన చేసిపై తరగతులకు పంపినందుకు వారికి కృతజ్ఞతలు గ్రామ యువకులు అంగన్వాడి టీచర్లు గ్రామ నాయకులు కాంగ్రెస్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుర్మయ్య, ఆర్ఎంపీ డాక్టర్ సురేష్, బిఎస్ పిమండల ఉపాధ్యక్షులు ధర్మన్న రామస్వామి, చంద్రమ్మ, భాగ్యమ్మ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మొక్కలు నాటి ఆన్లైన్‌లో నమోదు చేయాలి



జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి బ్యూరో జూలై 23 (జనంసాక్షి)**

లక్ష్యం మేరకు వన మహోత్సవం మొక్కలు నాటి ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వన మహోత్సవం కార్యక్రమం పురోగతి పై వెబ్ఎక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో 18 లక్షల 39 వేల మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. ఇందులో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా 10 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యం నిర్దేశించగా ఇరిగేషన్ శాఖకు 2 లక్షల మొక్కలు, మున్సిపాలిటీ, పంచాయతీ రాజ్ ద్వారా మిగిలిన మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ తప్ప మిగిలిన శాఖలు పెద్దగా లక్ష్యాలు సాధించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కలు నాటేందుకు వాతావరణం బాగా అనుకూలంగా ఉన్నందున వెంటనే స్థలాలు గుర్తించి పెద్దమొత్తంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటికి ఇచ్చే మొక్కలు పళ్ళ మొక్కలు అయి ఉండాలని పంచాయతీరాజ్ శాఖ అధికారిని ఆదేశించారు. మొక్కలు నాటి ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఇదే అంశం పై శుక్రవారం సమావేశం ఉంటుందని ఎప్పటిలోగా మొక్కలు నాటి పూర్తి నివేదికతో రావాలని ఆదేశించారు. జిల్లా అధికారులు, మండల ప్రత్యేకాధికారులు, తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, ఎంపీఓ లు తదితరులు వెబ్ ఎక్స్ సమావేశంలో పాల్గొన్నారు.

## అమరచింతలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ సంబరాలు

**ఆత్మకూర్ జూలై 24 (జనం సాక్షి)**



అమరచింత మున్సిపల్ కేంద్రంలో మంగళవారం అమ్మవారికి శ్రీ ఆంజనేయ స్వామి వారికి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గీతా సేల్ డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్ పళ్ళు పూలతోఅమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అమ్మవారిని వేడుకున్నాడు. వారితోపాటు వనపర్తి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, అమరచింత మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, అమరచింత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



Office of the Commissioner,
Endowments Department., T.S., Hyderabad.

**Proceedings in Rc. No.G2/2999/2024, Dt.12-07-2024.**

Sub: Endowments Department – Sri Gandi Anjaneya Swamy Temple, Budharam (V), Gopalpet (M), Wanaparthy District – Constitution of Non- Hereditary Trust Board – Orders – Issued.

Ref: Lr.No.C/93/2024, Dt.28.02.2024 from the Assistant Commissioner, Endowments Department, Mahbubnagar

In exercise of the powers vested in him U/s 15 of the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments Act 30/1987 (Act 30/87), the Commissioner, Endowments Department, Hyderabad hereby constitutes a Board of Trustees to the subject temple with the following persons as Trustees. The Trustees appointed herein shall hold office for a period of one year (01) from the date of taking oath of office and secrecy. Where the oath of office and secrecy are administered on different dates, the period of one (01) year shall be reckoned from the earlier of those dates.

| Sl. No. | Name of the Trust Board Member |
|---|---|
| 1 | Sri A.Petta Rao S/o Narsimha Rao |
| 2 | Sri M.Madhukar Rao S/o Anjaneyulu |
| 3 | Sri A.Thirupathaiah S/o A.Kurumaiah |
| 4 | Sri Balmuri Ravi Goud S/o Venkataiah Goud |
| 5 | Smt.Budhula Bhagyamma W/o Chittaiah |
| 6 | Sri M.Thaarya S/o M.Sukru |
| 7 | Smt.Panuganti Laxmi W/o Balaiah |

Sd/-M.Hanumantha Rao
Director (FAC)

Gazetted Superintendent



## బుద్ధారం గండి ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తలను ప్రకటించిన దేవాదాయ శాఖ

### ప్రత్యేక శ్రద్ధ వహించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో జూలై 23 (జనంసాక్షి)**

కమిటీ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , దేవాదాయ శాఖ క మంత్రి కొండ సురేఖ, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి ఆలయ ధర్మకర్తలు, గ్రామస్తులు,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం బుద్ధారం గ్రామ శివారులో గల గండి ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తలుగా పెంటారావు, మధుకర్ రావు, తిరుపతయ్య, బల్మూరి రవి గౌడ్, బందుల భాగ్యమ్మ, మూడావత్ తార్య పానుగంటి లక్ష్మీలను ఆలయ ధర్మకర్తలుగా ప్రకటిస్తూ మంగళవారం దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తమపై నమ్మకం ఉంచి తమను ఆలయ కమిటీ ధర్మకర్తలుగా ప్రకటించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించిన "వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇది వికసిత భారత బడ్జెట్

### బిజెపి రాష్ట్ర సీనియర్ నేత

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



ఇది వికసిత భారత్ బడ్జెట్ అని బిజెపి సీనియర్ నేత నాగురావు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్‌ను స్వాగతించారు. ముందు చూపుతో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే బడ్జెట్ అన్నారు. విద్యాఉపాధి, నిరుద్యోగులు, మహి ళలు, పేదల అభివృద్ధి కోసం బడ్జె ట్‌లో ప్రత్యేక ప్రాధాన్యం కల్పించారని అన్నారు.కొత్త పన్ను విధానంలో మార్పులు,గ్రామీణ అభివృద్ధి, ట్యాక్స్‌లో మార్పులు, బంగారం ధరల తగ్గింపు మంచి పరిణామాలనీఅన్నారు. మొత్తానికి ఈ బడ్జెట్ వికసిత భారత్ కు మరింత బాటలు వేసింది అన్నారు.

# ముదిరాజులను బిసి డి నుండి బిసి ఏలోకి మార్చాలి

### నాగర్ కర్నూల్ జిల్లా డిఎఫ్‌సిఎస్ డైరెక్టర్ గౌడుగు బాల్ చందర్

**కల్వకుర్తి జులై 23(జనం సాక్షి)**



కల్వకుర్తి మండలం ఎమ్మార్వో కు నాగర్ కర్నూల్ జిల్లా డిఎఫ్‌సిఎస్ డైరెక్టర్ గౌడుగు బాలచందర్ ముదిరాజ్ ముదిరాజులను బిసి–డి నుండి బీసీఏలోకి మార్చాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలచందర్ మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత ప్రాచీన, అధిక జనాభాగల కులమైన ముదిరాజ్ తెనుగోళ్లు ముత్తరాసి అయిన మేము ఎన్నో ఏండ్లుగా సమాజములో అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నాము అని అన్నారు. మా జనాభాలో మత్స్యవృత్తి మరియు తోటల పెంపకం ఇతర వృత్తుల పైన కూడా జీవనము కొనసాగిస్తున్నాము అని మిగతా వారు ఇతర వృత్తులపై ఉండి అత్యంత పేదరికంలో మరియు దుర్భరమైన పరిస్థితులలో తను జీవనాన్ని కొనసాగిస్తూరు అని తెలిపారు. సమాజములోని సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అత్యంత తక్కువ స్థాయిలో మా ప్రాతినిధ్యము ఉన్న విషయాన్ని గుర్తుచేస్తూ ఎన్నికల మేనిఫెస్టోలో అభయహస్తంలో మీరు ఇచ్చిన హామీలు మా వర్గాలలో కొంత విశ్వాసాన్ని కలుగచేసినాయి మీ ప్రభుత్వము అధికారములోనికి వచ్చి 6 మాసాలు పూర్తయిన సందర్భంగా మా సమస్యల పరిష్కారము కొరకై దృష్టి సారించ వలసినదిగా కోరారు.ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ను ఏర్పాటు చేస్తూ ప్రకటించినందున ధన్యవాదములు తెలియజేస్తూ దానికి మా సంఖ్య పరంగా కూడా ఆలోచించి ప్రతి సంవత్సరానికి రూ.1000 కోట్ల నిధులు కేటాయించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు కార్పోరేషన్ ఏర్పాటుచేసి తగిన నిధులు కేటాయించాలి అని దాని కి ఒక ముదిరాజ్ ను మాత్రమే చైర్మన్ గా నియమించాలి డిమాండ్ చేశారు. తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం తెలంగాణ మత్స్య కోఆపరేటివ్ ఫెడరేషను వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్ మరియు పాలక మండలిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ముదిరాజ్ మహాసభ యువజన సంఘం అధ్యక్షులు జమ్ముల శ్రీకాంత్, కొల్లూరి శ్రీధర్, యంగంపల్లి ఎఫ్ సి ఎస్ అధ్యక్షులు రామస్వామి, ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి వెంకటయ్య, జిల్లెల్ల ఎఫ్ సి ఎస్ అధ్యక్షులు తాడెం జంగయ్య, మార్చాల ఎఫ్ సి ఎస్ అధ్యక్షులు శ్రీకాంత్, బందారు శ్రీనివాసులు, చింతామౌని యాదయ్య. ఉపాధ్యక్షులు కొండ్ల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు సురేష్, పుట్ట రాజశేఖర్, యాదయ్య, గౌడుగు తిరుపతయ్య, భీమని సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# అవకాడో పండ్లతోటను పరిశీలించిన మాజీ మంత్రి

**వనపర్తి, జూలై 23 (జనంసాక్షి):**



రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం దేబ్బాగూడ గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు రామావత్ జైపాల్ నాయక్ తన వ్యవసాయ క్షేత్రంలో సాగు చేస్తున్న అవకాడో పండ్ల తోటను మంగళవారం సందర్శించినట్లు మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెల్లడించారు. వనపర్తిలోని తన నివాసంలో ఆధునిక సేద్యంపై విలేకరులతో పలు అంశాలను ప్రస్తావించారు .లండన్ నగరంలో ఎంబీఏ పూర్తి చేసిన జైపాల్ నాయక్ వ్యవసాయంపై మక్కువతో స్వగ్రామం చేరుకొని తన వ్యవసాయ క్షేత్రంలో అవకాడో పండ్లను పండిస్తున్నారని అన్నారు .అవకాడో పండ్లతో పాటు వివిధ రకాల పండ్ల తోటలు, కూరగాయలు ఆధునిక పద్ధతులలో అధిక దిగుబడి సాధిస్తున్నారని అన్నారు. ఆయన ఆహ్వానం మేరకు ఆ పండ్ల తోటలను సందర్శించి సాగు విధానాన్ని అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు . అవకాడో పండ్లలో పోషక విలువలు, విటమిన్ సి,పొటాషియం, మెగ్నీషియం, ప్రోటీన్ వంటివి కలిగివుంటాయని తెలిపారు. ఇలాంటి పంటలపై ప్రభుత్వం రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. తెలంగాణలో అన్ని రకాల పంటలు వేయడానికి భూమి వాతావరణ పరిస్థితులు అనువుగా ఉన్నాయని, వరి, వేరుశనగ లాంటి సాధారణమైనవి కాకుండా వాణిజ్య పంటలు కూడా సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అందుకే తాను వ్యవసాయ శాఖా మంత్రిగా ఉన్న సమయంలో వాణిజ్య పంటలు, ఫండ్ల తోటలు, కూరగాయలు, వివిధ రకాల నూనె గింజల పంటల పట్ల రైతులకు అవగాహన కల్పించానని గుర్తు చేశారు. ప్రభుత్వాలు కూడా వాటిని సాగు చేసే రైతులను ఆర్థికంగా ప్రోత్సాహం అందించాలని సూచించారు ఆదిలాబాద్ జిల్లాలో భారీ విస్తీర్ణంలో ఆపిల్ పండ్లను పండించి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారని అన్నారు.స్థానికంగా ఉండే ప్రజల అవసరాలకు తగినట్లు అన్ని రకాల పంటలు వేయడం వలన వాటిని చౌకగా అందించవచ్చని అన్నారు. తన వ్యవసాయ క్షేత్రంలో అన్ని రకాల పంటలను సాగును ప్రయోగాత్మకంగా చేపట్టి మంచి ఫలితాలను సాధించామని, ఇతర రైతులను ఆహ్వానించి మెళకువలను నేర్పుతున్నానని వెల్లడించారు.

## స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌ను కలిసిన మండలాల యువజన అధ్యక్షులు



మక్తల్ జూలై 23 (జనంసాక్షి) తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన శివసేనారెడ్డిని హైద రాబాదులోని ఆయన కార్యాల యంలో మక్తల్ నియోజకవర్గ ంలోని అన్ని మండలాల యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేసి అభినందనలు తెలిపారు. అనంతరం వారు పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మండల అధ్యక్షులు కల్లూరి గోవర్ధన్, లింగం, ఆనంద్, కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలు



మక్తల్ జూలై 23 (జనంసాక్షి) ప్రముఖ స్వతంత్ర సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్, బాల గంగాధర తిలక్ జయంతి వేడుకలను మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ ఆజాద్ మరియు బాల గంగాధర్ తిలక్ చిత్రపటాలకు పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సూర్య ఆంజనేయులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా సమర్పించిన గొప్ప యోధుడు ఆజాద్ అని కొనియాడారు. సామూహిక గణేష్ ఉత్సవాలు శివాజీ జయంతుల నిర్వహణతో భారతీయులందరిని స్వతంత్ర సమరంలో ఐక్యం చేసిన మరొక గొప్ప నాయకుడు బాల గంగాధర్ తిలక్ అని వారి ఆశయాలు కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చంద్రశేఖర్, ఆజాద్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సత్యనారాయణ, కుర్మయ్య, వంశీ, పాపిరెడ్డి, నవీన్, నాని, కరణ్, రవి, మధు, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బోనాల పండుగ

మక్తల్ జూలై 23 (జనంసాక్షి) మక్తల్ భవసార్ సమాజ్ తరపున 44వ ఆషాఢ వనమహోత్సవం, బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భవసార్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ జైతన, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య హజరారయ్యారు. భవాని మాత దేవాలయంలో తెల్లవారుజామున అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో బోనాలు ఎత్తుకొని సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ పట్టణ పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా మక్తల్ భావసార్ క్షత్రియ సమాజ్ ప్రెసిడెంట్ బొడికే సత్యనారాయణ మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను మా పూర్వీకులు గత 44 సంవత్సరాలుగా చేయడం జరిగిందని తెలిపారు. రంగరేజ్ (దర్జీ)గా పిలువబడే మేము ఎంతో వెనుకబడి ఉన్నామని తెలంగాణ ప్రభుత్వం మా కులస్తులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ జైతన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో భావసార్ కుటుంబాలు లక్షల మంది పేదవాలుగా ఇప్పటికి కూడా జీవిస్తున్నారు. వాళ్లను గుర్తించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గౌరవాధ్యక్షులు బోడికె రామకృష్ణ రావు, బావసార్ క్షత్రియ సమాజ్ సెక్రటరీ రంగ్రల్ జీవన్ రావు, కోశాధికారి నౌలె ఆనంద్, వైస్ ప్రెసిడెంట్ గా క్షీరసాగర్, నారాయణరావు, బోడికె శివాజీ రావు, జాయింట్ సెక్రెటరీ గా పట్కే శోభన్ బాబు, యువ పరిషత్ బోడికె అంబదాస్ రావు. నీంకర్ శ్రీనివాసరావు, మహిళా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరితోనే జనగామ నియోజకవర్గం అభివృద్ధి

- కొమురవెల్లి దేవస్థాన తాజా మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి
- చేర్యాలలో ఘనంగా ఎంపీ చామల జన్మదిన వేడుకలు



చేర్యాల జూలై 23 (జనంసాక్షి) : మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తోనే జనగామ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని కొమురవెల్లి దేవస్థాన తాజా మాజీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి అన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని కొమ్మూరి నివాసంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో జనగామ నియోజకవర్గం వెనుకబడిపోయిందని, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి సారధ్యంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో మరింత అభివృద్ధి చెందనుందని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రెండు లక్షల రుణమాఫీ వంటి పథకాలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా నిలుస్తుందన్నారు. జనగామ నియోజకవర్గ ప్రజల పక్షపాతి ప్రతాప్ రెడ్డి, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ల సహకారంతో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరువ చేయాలని కోరారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో గడుపుతూ రాబోవు రోజుల్లో మరింత ఉన్నత శిఖరాలు అవరోధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్లు ఆడెపు చంద్రయ్య, ముస్త్యాల కిష్టయ్య, చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, చెవిటి లింగం, ముస్త్యాల తార యాదగిరి, ఏఎంసీ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ, తడక లింగమూర్తి, అంబాల శ్రీనివాస్, దాసరి శ్రీకాంత్, గూడెపు మహేష్, వెలుగల మల్లేశం, జిల్లా రాజేశం, వంగపల్లి శ్రీనివాస్, ఎండి ఖాజా, మల్లిగారి నర్సింహులు, పచ్చిమడ్ల వెంకటయ్య, గుర్జ చంద్రం, బుట్టి బిక్షపతి, బుడిగె రమేష్, భూమని బాలరాజు, కాటం శ్రీనివాస్, వెలుగల నాగరాజు, వెలుగల దుర్గయ్య, పోతుగంటి ప్రసాద్, కూరెళ్ల యాదగిరి, బుడిగె వెంకటేష్, తుమ్మలపల్లి శ్రీనివాస్, మామిడాల నాగరాజు, బండి శ్రీనివాస్, ముత్తగారి శ్రీనివాస్, నాగేంద్రబాబు, రాజు, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేసుకోవాలి



టేక్మాల్ జూలై 23 (జనం సాక్షి) టేక్మాల్ మండల కేంద్రంలోని రైతువేదికలో రుణమాఫీ కి సంబంధించిన ఫిర్యాదులను మరియు రైతు బీమా దరఖాస్తులను స్వీకరించడం జరిగింది రుణమాఫీకి సంబంధించి రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం రైతుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు అందులో భాగంగా ప్రభుత్వం రైతులకు మొదటి విడతలో ఒక కుటుంబం కి సంబంధించి లక్ష రూపాయలు మాఫీ చేయడం జరిగిందని తెలిపారు లక్ష లోపు రుణం తీసుకొని మాఫీ కానీ రైతులు ఏదైనా సమస్యలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేసుకోవాలి అన్నారు. రైతు బీమా పథకం కొత్తగా పాస్ బుక్ వచ్చిన రైతులు మరియు గత ఏడాది రైతు బీమా నమోదు చేసుకొని రైతులు, రైతు బీమా కోసం మీ వయస్సు 18 నుండి 59(14-08-1965 నుండి 14-08-2006) సంవత్సరాల మధ్య ఉన్నట్లయితే ఆగస్టు 4వ తేదీలోగా మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారిని కలిసి రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు బీమాలో తప్పుల సవరణకు ఈనెల 29 వరకు అవకాశం ఉంటుంది ఇదివరకే దరఖాస్తు చేసుకున్న రైతులు మరల దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు అన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు శేరి బాల నారాయణ గుప్త

చేర్యాల జూలై 23 (జనంసాక్షి) : వానకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేర్యాల పట్టణ కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు శేరి బాల నారాయణ గుప్త తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో బాల నారాయణ గుప్త మాట్లాడుతూ..మలేరియా, డెంగ్యూ, చికెన గున్యా వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నిలువ నీటిలో అబేట్ వేయాలన్నారు. ప్రజలు దోమలు కుట్టకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడుకోవాలని, పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరాలు వస్తే వెంటనే నివారణ చర్యలు చేపట్టే విధంగా వైద్యులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంట్లలో ఎక్కువ కాలం నిల్వ ఉన్న నీటితో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందన్నారు. తడి, పొడి చెత్తను పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. దోమల వ్యాప్తితో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతి వార్డులోని ఇంటింటికి తిరుగుతూ దోమల వ్యాప్తిపై మున్సిపల్ సిబ్బంది అవగాహన కల్పిస్తూ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అపరిశుభ్ర వాతావరణంలో బ్లీచింగ్, క్లోరైడ్ పిచికారీ చేయాలని మున్సిపల్ అధికారులను కోరారు.





## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కొండపాక, జూలై,23(జనం సాక్షి): కొండపాక మండల కేంద్రంలోని డిసిసిబి బ్యాంకు రైతులకు రుణమాఫీ కావడంతో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసిసిబి బ్యాంకు ఖాతా ద్వారా రుణాలు తీసుకున్న 494 మంది రైతులకు మొదట విడుదల రూ.1.94 కోట్ల రూపాయల రుణమాఫీ రైతులకు మాఫీ చెక్కులను అందజేశామన్నారు. రుణమాఫీ రావడంతో ప్రతి రైతు కళ్ళలో ఆనందంతో ఉన్నారని కొనియాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన రేవంత్ రెడ్డి బాటలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కోరారు. రాబోయే రోజులలో ప్రతి గ్యారెంటీ అమలు చేసి పేద ప్రజలకు అండగా సీఎం రేవంత్ రెడ్డి ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు,విరుపాక శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్ రావు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యాడ వెంకటేష్, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆషాడ మాస ఉత్సవాలు



**ఫోటో ఎక్స్పో గోడపత్రిక విడుదల అధ్యక్షులు నాగుల విజయ్ కుమార్**

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 23(జనం సాక్షి)**
సదాశివపేట ఫోటోగ్రాఫర్ల, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆషాడ మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళ వారం అధ్యక్షులు నాగుల విజయకుమార్ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు నైవేద్యాలు సమర్పి ంచి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఈనెల26,27,28 తేదీలలో హైదరాబాదులో నిర్వహించే ఫోటో ఎక్స్పో కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్ హాజరై విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్, సదాశివపేట సంఘం అధ్యక్షులు నాగుల విజయకుమార్‌లు మాట్లాడుతూ మారుతున్న కాలనికి అనిగుణంగా నూతన టెక్నాలజీతో ఫోటోగ్రాఫర్లు ముందుకు సాగాలన్నారు. ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని ఫోటోగ్రాఫర్లకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై రుణాల అందించాలన్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక చాలామంది యువత ఫోటోగ్రఫీ వృత్తిలో స్థిరపడి జీవనం సాగిస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బిట్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి జయ చింతాన్, పిఆర్ఓ రుమాండ్ల రాజు, కొండాపూర్ అధ్యక్షులు శ్రీకాంత్, జిల్లాకోశాధికారి ప్రభాకర్, జిల్లా సలహాలు దారులు మంత్ర రాజేందర్, నాగారం రామకృష్ణ, సత్తిబాబు, మల్లేశం, నరేష్, శివ, శ్రీనివాస్, మహేష్, నందు, ప్రసాద్ పాల్గొన్నారు.



## బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి

**న్యాల్ కల్, జులై 23, (జనం సాక్షి) :**
రాష్ట్రంలో వెంటనే జనగణన చేపట్టి, బీసీ డిక్లరేషన్ ప్రకటించి స్థానిక సంస్థల ఎన్నికల్లో 23 శాతం నుండి 42 శాతం వరకు రిజర్వేషన్లు కల్పించాలని భాజపా నేతలు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయ ంలో ఉప తహసిల్దార్ రాజిరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల భాజపా అధ్యక్షుడు ఓంకార్, ఓబీసీ అధ్యక్షుడు శివాజీ పాటిల్, వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు.



## గృహప్రవేశానికి హాజరైన జిన్నారం మాజీ ఎంపీపీ

**జిన్నారం జులై 23 (జనంసాక్షి)**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నియోజకవర్గం జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మ బస్తిలో సంజయ్, దంపతుల గృహప్రవే శానికి ఉమ్మడి జిన్నారం మండల పరిషత్ ప్రెసిడెంట్ కొలన్ రవీందర్ రెడ్డి మంగళవారం నాడు హాజరై విందు స్వీకరిం చారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడు తూ ఆషాడ మాసంలో గృహప్రవేశాల కార్యక్రమాలు చేయడం వలన అమ్మవారి కృప కటాక్షాలు వారి వారి ఇంటి పైన అలాగే ఆ కుటుంబం పై అమ్మవారి కృప కటాక్షాలు ఉంటాయని కొనియాడారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బొల్లా రం మున్సిపల్ కౌన్సిలర్లు జైపాల్ రెడ్డి, పుండరీకం, బీరప్ప, శ్రీకాంత్ యాదవ్ , యాదగిరి తదిర్లు పాల్గొన్నారు.

## రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి గోవిందరాజులు**



**దౌల్తాబాద్ జూలై 23(జనం సాక్షి)**
మండలంలోని రైతులందరూ రైతు బీమా లేని రైతులు రైతు బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి గోవిందరాజులు తెలిపారు. మండల పరిధిలోని దొమ్మాట ,దౌల్తాబాద్, ముబారస్ పూర్, తిరుమలపూర్ రైతు వేదికల్లో 2024 సంవత్సరానికి రైతు బీమా నమోదు కార్యక్రమం వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్వహిస్తున్నారు. ఇటీవల కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ బుక్కులు 18 నుంచి 59 సంవత్సరాల లోపు గల రైతులు రైతు బీమా దరఖాస్తు ఫారాన్ని నింపి రైతు యొక్క ఆధార్ కార్డు ,నామిని ఆధార్ కార్డు ,పాస్ బుక్, సెల్ నెంబరు జిరాక్స్ పేపర్లు జతపరిచి రైతువేదికల్లో ఉన్న ఏఈఓ లకు అందజేయాలని తెలిపారు. రైతులు అనుకోకుండా ఏ కారణం చేత అయినా మరణించినట్లయితే నామినీకి 5 లక్షల రూపాయల బీమా పొందే అవకాశం కలదు. ఈ యొక్క బీమా గడువు ఆగస్టు 5 తేది వరకు కలదు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అంబటి రాజు , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ దేశానికే అదర్శం



**కురుమ సంఘం మండల అధ్యక్షుడు శేవల్ల రాజయ్య**

**చేర్యాల జూలై 23 (జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ దేశానికే ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, కురుమ సంఘం మండల అధ్యక్షుడు శేవల్ల రాజయ్య అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీకి సీఎం శ్రీకారం చుట్టి రైతు బాంధవుడిగా నిలిచిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడత లక్షలోపు రుణాలను మాఫీ చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమన్నారు. రైతు శ్రేయస్సుయే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డిలకు రైతుల పక్షాన రాజయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కడవేరుగు క్లస్టర్‌కు ఏఈఓను వెంటనే నియమించాలి

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి**




**చేర్యాల జూలై 23 (జనంసాక్షి) :**
మండల పరిధిలోని కడవేరుగు, పోతిరెడ్డిపల్లి గ్రామాల క్లస్టర్‌కు ఏఈవో లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నియమించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళ వారం ఈ సందర్భంగా కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..గత ఆరు నెలల నుంచి ఏఈఓ లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే జిల్లా వ్యవసాయ అధికారి స్పందించి వెంటనే నియమించాలని పలుమార్లు జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రాలు అందించినప్పటికీ నేటి వరకు ఏఈఓను నియమించలేదని వెంటనే ఏఈఓను నియమించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు.



## మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

**డీఅర్‌డీఏపిడి శ్రీనివాస రావు**

**అల్లాదుర్గం జూలై 23 (జనంసాక్షి)**
మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని డిఅర్‌డిఎపిడి శ్రీనివాస రావు అన్నారు మండలంలోని చిల్వర్ గ్రామపంచాయతీ పరిధిలోనీ ఓ వెంచర్లో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం పని మహోత్సవంలో భాగంగా 78,500 మొక్కలు నాటాలని తెలియజేసిన ఇప్పటివరకు 42,800 వేల మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, తహశీల్దారు సతీష్, సీఐ రేణుక ఎస్సై ప్రవీణ్ రెడ్డి, ఏపీవో సుధాకర్, టి ఏ జ్యోతి, పంచాయతి కార్యదర్శి లింగప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ హనుమంతు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పులశేషారెడ్డి, కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి ,మధు, బేతయ్య, అంజాగౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## శనిగరం గ్రామంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

మొదటి పేజీ తరువాయి..

చిన్న చిన్న పదాలు సైతం చెప్పడంతో కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారులకు బాలామృతం, కోడిగుడ్లు, ఇతర పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలని ప్రతినెల ఎత్తు,బరువు కొలువాలని అంగన్వాడీ టీచర్ కు సూచించారు. అలాగే కిచెన్ షెడ్ ను పరిశీలించి వర్షం వస్తే ఇబ్బందిగా ఉందని గ్రహించి షెడ్డు ముందు భాగంలో ఓపెన్ రేకుల షెడ్డును నిర్మించాలని పంచాయతీరాజ్ శాఖ ఈ ఈ శ్రీనివాస రెడ్డిని ఆదేశించారు. అలాగే మండల పరిషత్ పాఠశాలను సందర్శించి ఐదవ తరగతిలో చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లీష్ భాషపై ఉన్న పట్టు, స్పష్టతను పరిశీలించారు. పాఠశాల ముందు భాగంలో పాత పాడుబడిన బిల్డింగ్ ఉండడం వల్ల ఇబ్బందిగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కన్యాకుమారి కలెక్టర్‌కు తెలుపగా పాత భవనమును కూల్చివేయాలని పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాస రెడ్డిని ఆదేశించారు.

## మొక్కల పరిరక్షణ అందరి బాధ్యత

మొదటి పేజీ తరువాయి..

ప్రతిఒక్కరూ ఈ విషయం గుర్తు పెట్టుకోవాలని సూచించారు.చెట్లు, అడవులు లేకపోతే వర్షాలు పడక, పంటలు పండక చాలా దుర్భర పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందని వివరించారు. నాటిన మొక్కలను తల్లితో సమానంగా కాపాడుకోవాలని సూచించారు. ప్రకృతిని పరిరక్షించుకునేందుకు అందరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవతి వనపర్తి డిఎస్పి జై వెంకటేశ్వరరావు డిసిఆర్‌బిడిఎస్‌పి కృష్ణ కిషోర్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ కౌన్సిలర్లు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ముని సిసిఎస్‌సిఐ రవి పాల్ వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం జిల్లా ఎస్‌ఐలు పోలీస్ సిబ్బంది వనపర్తి లారీ అసోసియేషన్, ఆటో అసోసియేషన్ వారు అనూస్ కాలేజీ ,మైనార్టీ గురుకుల కాలేజీ వివిధ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో బోనాల ఉత్సవాలు

**సంగారెడ్డి , జులై 23(జనం సాక్షి)**



ఆషాడ మాసం పురస్కరించుకొని మంగళవారం సదాశివపేట పట్టణంలోని గురు నగర్ కాలనీ శ్రీ భవాని మందిరం బోనాల ఉత్సవాలు వార్డు కౌన్సిలర్ సాతాని లలితా శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బోనాల ఊరేగింపులో తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల ఉత్సవాల్లో గ్రామ దేవతల వేషాధరణలు, పోతురాజుల విన్యాసం, శివసత్తుల పూనకాలు, యువకుల డీజే పాటలు ఆకట్టుకున్నాయి.



## ప్రయివేట్ పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి

**సంగారెడ్డి జులై 23(జనం సాక్షి)**

పట్టణంలోని జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలను మంగళవారం సదాశివపేట మండల విద్యాధికారి శంకర్ అకస్మికంగా సందర్శించి స్కూల్ పరిసరాలను మరియు క్లాసు రూమ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యానికి ఉపాధ్యాయులకు తగు సూచనలు అందించారు. ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలలో బోధన విధానం, వసతులు మరియు సౌకర్యాలు బాగున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రణీత మరియు స్కూలు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

**జిన్నారం జులై 23 (జనంసాక్షి)**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల తాసిల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ను వెంటనే అమలు చేయాలని జిన్నారం మండల బిజెపి పార్టీ తరఫున మంగళవారం నాడు జిన్నారం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా ఓబీసీ అధ్యక్షులు అగ్రహారం శంకర్, సంగారెడ్డి జిల్లా ఓబిసి కార్యదర్శి ఉదయ్ కుమార్, ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. తదానంతరం తాసిల్దార్ బిక్షపతికి వినతిపత్రాన్ని సమర్పించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్,బూత్ అధ్యక్షులు వీరేష్ ,మహేష్, బిజెపి కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



## స్మశాన వాటికలో వెలిసిన ముళ్ళ పొదలు

**జిన్నారం జులై 23(జనంసాక్షి)**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం అన్నారం గ్రామపంచాయతీ పరిధిలోగల స్మశాన వాటికలో విపరీతమైన ముళ్ళ పొదలు మరియు విపరీతమైన జిబ్బు పిచ్చిమొక్కలు పెద్ద ఎత్తున పెరిగినాయి.శవాలను తీసుకెళ్లేటప్పుడు కాళ్లకు ముళ్ళు,పలిగినసీసాలు గుచ్చుకుంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇతర ఊర్లల నుండి వచ్చే బంధువులు మేజర్ గ్రామపంచాయతీ అయినా అన్నారంలో ఈ విధంగా ఉన్నది ఈ స్మశానవాటి కానీ ఎక్కడో మారుమూలల గ్రామాల్లో నయం ఇంత అధ్వానంగా ఉండదని వాళ్లు వాపోతున్నారు. కావున ఇప్పటికైనా గ్రామపంచాయతీ సెక్రెటరీ కాని మరియు స్పెషల్ ఆఫీసర్ కానీ స్మశాన వాటిక పై దృష్టి పెట్టి ప్రజలకు సహకరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# 2 లక్షల రుణాన్ని ఒకేసారి మాఫీ చేయాలి



**కాశపాగ ఇమ్మయ్య**

**పుల్కల్, జులై 23 (జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో ప్రజలతో నాటకాలాడుతుందని సంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అండ్ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య ఆరోపించారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వారి కుటిల బుద్ధి బయటపడిందని, ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. 2 లక్షల రుణమాఫీ అంటే 40 శాతం రుణమాఫీ కాదన్నారు. వేడుకలు రైతుల వేడుకలు కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై రైతులు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. రైతులను మోసం చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుని పదవికి రాజీనామా చేయాలని చెప్పడం సిగ్గుచేటని అయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు హామీల్లో ఒక్క హామీ కూడా సరిగ్గా అమలు కావడం లేదన్నారు. 500 లకు ఇస్తామన్నా గ్యాస్ ఏమైందని, మహిళలకు ఇస్తామన్నా ప్రతినెలా 2500, వృద్దులకు వితంతువులకు పెంచుతామన్నా పెన్షన్ ఏమైందని ప్రశ్నించారు. ఇలాంటి తప్పుడు మాటలు మాట్లాడే నాయకులు వేదాలు చెప్పడం తగదన్నారు. అధికారం ఇచ్చినా ప్రజలకు మాయ మాటలు చెప్పడం తాగదని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి అసత్యాలు ప్రచారం చేసిందని కాంగ్రెస్ ఇలా చేయడం కొత్తేమీ కాదనీ, రాష్టంలో ఉన్న రైతులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లక్ష రూపాయలు మాఫీ చేశామని, గొప్పలు చెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం 40% రైతులకు రుణమాఫీ చేయలేదని కాంగ్రెస్ హయాంలో బూటకపు మాటలు తప్ప మరోకటి లేదని అయన హెచ్చరించారు.

# ఏకగ్రీవంగా కొమురవెల్లి మండల టీఎస్‌యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**పెండింగ్‌లో ఉన్న ఐదు డిఎలను వెంటనే విడుదల చేయాలి:టీఎస్ యుటిఎఫ్**



**కొమురవెల్లి జూలై 23 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) కొమురవెల్లి మండల నూతన కమిటీని ఈరోజు సాయంత్రం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండలాధ్యక్షుడిగా గురువన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్జీటీగా ఎదురు నిర్వహిస్తున్న నగవత్ బిక్షపతి మరియు మండల ప్రధాన కార్యదర్శిగా కొమరవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న గ్యార ప్రవీణ్ కుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఈరోజు గురువన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిఎస్ యుటిఎఫ్ మహాసభ చింతల కనకయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ఎన్నికల పరిశీలకుడిగా జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి మరియు ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి కోడిపల్లి ప్రశాంత్ కుమారులు హాజరయ్యారు. 12 మందితో కూడిన టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు. అనంతరం మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలతో పాటు ఉద్యోగుల వేతనాల్లో పెంపు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2023 జూలై 1 నుంచి అమలు చేయాల్సిన పి ఆర్ సి ని కూడా వెంటనే ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దేవులపల్లి గిరిబాబు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జి .ప్రవీణ్ కుమార్, జిల్లా ప్రచురణాల కమిటీ కన్వీనర్ ఈ తిరుపతి, జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కో కన్వీనర్ ఎం శివుడు, జిల్లా కమిటీ సభ్యులు చింతల కనకయ్య, కృష్ణంరాజు, ఎన్ బిక్షపతి, రమేష్, అర్పిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ వచ్చిన రైతుల నుండి ఫిక్స్ డిపాజిట్లు చేయటం సరికాదు

- **మాఫీ అయిన రైతులకు మొత్తం డబ్బులు ఇవ్వాలి**
- **సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి**

**కొమురవెల్లి జూలై 23 (జనం సాక్షి)**

రుణమాఫీ జరిగిన రైతుల నుండి బ్యాంక్ అధికారులు ఫిక్స్ డిపాజిట్లు చేయించడం సరికాదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంక్ ముందు రుణమాఫీ జరిగిన రైతుల నుండి బ్యాంకు అధికారులు ఫిక్స్ డిపాజిట్లు చేయించడాన్ని నిరసిస్తూ రైతులతో కలిసి ధర్నా నిర్వహించి బ్యాంక్ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ జరిగిన రైతులు బ్యాంకులో డబ్బులు తీసుకోవడానికి వస్తే వాళ్లను బలవంత పెడుతూ బ్యాంకు అధికారులు ఫిక్స్ డిపాజిట్లు చేయించుకుంటున్నారని తెలిపారు. అప్పు మాఫీ కావడంతో పెట్టుబడుల కోసం డబ్బులు తీసుకువెళ్తున్న రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని బ్యాంక్ హెచ్చరించారు. ఎలాంటి షరతులు లేకుండా మాఫీ జరిగిన రైతులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో



సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, నాయకులు బక్కెల్లి బాలకిషన్, తాడూరి మల్లేశం, ఉల్లంపల్లి సాయిలు, నీల బిక్షపతి, ఆరుట్ల రవి, తాడూరు మహేందర్, కానుగుల రాజు, రాజేశం, నరెడ్ల నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి



**బెజ్జంకి,జూలై23,(జనం సాక్షి):**

మండల కేంద్రంలోని పోతారం గ్రామంలో మంగళవారం గత 15 సంవత్సరాల క్రితం మూతపడి పునః ప్రారంభమైన ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సందర్శించారు. పాఠశాల పునరుద్ధీకరణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనిచేసిన గ్రామపంచాయతీ మాజీ కార్యదర్శి జ్యోతిని,మల్టీపర్పస్ వర్కర్ బాబునీ,పిల్లల తల్లిదండ్రులకు అభినందించారు.పాఠశాల మౌలిక వసతుల సదుపాయం కొరకు అంచనాలను తయారు చేసి పంపించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, డి ఈ మహేష్, సెక్యురల్ ఆఫీసర్లు రామస్వామి, రంగనాథ్, ఎంపీడీవో లక్ష్మప్ప, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ విష్ణు, ఎంఎల్ఓ మహతి లక్ష్మి, పంచాయతీరాజ్ శాఖ ఏఈ సమ్మయ్య, ఎలక్ట్రిసిటీ ఏఈ చాంద్ పాషా, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి రేణుక, పాఠశాల ఉపాధ్యాయుడు రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీడబ్ల్యు బాబు, పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిజమైన వారసుడిని నేనే

## నకిలీ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**శివ్వంపేట జూలై 23 (జనంసాక్షి):**

తమ సొంత పట్టా భూమికీ కొంతమంది వ్యక్తులు తామే వారసులమని భూమిని కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని తామే వారసులమని చెప్పుకునే నకిలీలపై చర్యలు తీసుకోవాలని బిజిలిపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అఫ్జల్ పేర్కొన్నారు. మంగళవారం భూమిని కొనుగోలు చేసిన సద్ది మాధవరెడ్డి తో కలిసి ఆయన మండల కేంద్రం శివంపేటలోని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసిల్దార్ శ్రీనివాసరావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఫ్జల్ మాట్లాడుతూ గ్రామంలో గల తన పట్టా సర్వేనెంబర్ 88/2లో ఒక ఎకరం పద్నాగూ 1 – 14 గుంటల భూమి వంశపరం ఫరంగా మా తండ్రి మహమ్మద్ హుస్సేన్2014 చనిపోగా



అట్టి భూమికి సంబంధించి రెండు సంవత్సరాల క్రితం పట్టాదారు పాసు బుక్కు, డెత్ సర్టిఫికెట్ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించి నా పేరు ఫౌతి చేయించుకున్నానని తెలిపారు. నా అవసరాల నిమిత్తం అట్టి భూమిని హైదరాబాద్‌కు చెందిన సద్ది మాధవరెడ్డికి 2022 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేశాను. ఈమధ్య కొంతమంది వ్యక్తులు ఈ భూమికి తమే వారసులమని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రెండు రోజుల కింద ఫిర్యాదు చేయగా నిజమైన భూయజమాని అమ్మిన కొన్నవారు తహసిల్దార్ శ్రీనివాసచారికి సంబంధిత డాక్యుమెంట్లు చూయించారు. నిజమైన వారసులం నేనే అని మహమ్మద్ అఫ్జల్ తెలిపారు. మీకు ఫిర్యాదు చేసిన వారు దగ్గర నుండి సంబంధిత డాక్యుమెంట్స్ ఉంటే తీసుకువచ్చి చూయించాలని తహసిల్దార్ దృష్టికీ ఆయన తీసుకువెళ్లారు. గ్రామానికి చెందిన నా యొక్క పట్టా భూమి సర్వేనెంబర్ 88/2లో 1–14 మరియు సర్వేనెంబర్ 149లో 1–15భూమికి సంబంధించి గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ జహంగీర్, ఎస్ కే. షాన్, దీనిలో వారికి ఎలాంటి సంబంధంలేదని గ్రామంలో వారిపై కొంతమంది రాజకీయంగా దుష్ప్రచారం చేస్తున్నారని గ్రామంలో అల్లర్లు సృష్టించేందుకు నా భూమికి సంబంధించి వారికి ఎలాంటి సంబంధం లేదని ప్రస్తుత భూయజమాని సద్ది మాధవరెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలకు జిఎంఆర్ వరలక్ష్మి సంస్థ చేయూత




**తూప్రాన్ జూలై 23(జనం సాక్షి):**

ప్రభుత్వ పాఠశాలల మౌలిక సౌకర్యాలను జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సంస్థ కృషి చేస్తుందని జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ తెలిపారు. మనోహరాబాద్ మండల పరిధిలో గల కూచారం కసూర్బా గాంధీ బాలిక విద్యాలయనికి జియంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆటోమేటిక్ స్కూల్ రింగ్ బెల్ మరియు గ్రీన్ బోర్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి జి.యం.ఆర్ పోచంపల్లి హైవేస్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ ముఖ్య అతిధిగా విచ్చేసి స్కూల్ ఆటోమేటిక్ రింగ్ బెల్ మరియు గ్రీన్ బోర్డ్స్ పాఠశాల సిబ్బందికి మరియు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనా కోసం జి.యం.ఆర్ సంస్థ కృషి చేస్తుందని తెలియజేశారు. ఆ తరువాత విద్యార్థులకు రోడ్డు భద్రతాపై అవగాహనా కల్పించారు. జియంఆర్ సంస్థ వారికీ పాఠశాల ప్రత్యేక అధికారి కృష్ణ తేజ, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఫౌండేషన్ ప్రతినిది శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జి.యం.ఆర్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## గౌసబాద్‌లో శ్రీలక్ష్మి మాత బోనాల మహోత్సవం

**సంగారెడ్డి జులై 23 (జనంసాక్షి)**

మొగుడాంపల్లి మండలం గౌసబాద్‌లో ప్రతి సంవత్సరంలాగానే ఈ యేడు కూడా గ్రామస్తులు శ్రీ లక్ష్మి మాతకు బోనాల మహోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులంతా అమ్మవారికి బోనాలను తయారు చేసుకొని నైవేద్యం, అభిషేకలు నిర్వహించి అమ్మవారికి బోనం సమర్పించారు. అదేవిధంగా అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. సమర్పించారు. తదుపరి బోనాల ఊరిగింపు కార్యక్రమం ఆలయ ప్రంగానం నుండి బంగారు మైసమ అల్లయ్యం వరకు అంగరంగ వైభావంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ వారి వేషాధరణాలు, చినరుల నృత్యాలు, పోతారాజుల విన్యాసాలు భక్తులను అలరించాయి. గ్రామ పెద్దాలు మాట్లాడుతూ గ్రామంలో వున్న ప్రజలందరూ ఆయుహారోగాలతో, సుఖ సంతోషాలతో, చక్కని పాడిపంటలతో కళకలడాలని అమ్మ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబెర్స్ జె. రాజు, బి. బస్వారాజ్, ఎం. అంజప్ప, జగనత్, బీ. సిద్దప్ప, రమేష్, జెట్టప్ప, అశోక్ రెడ్డి, జనార్దన్, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ 144 సర్వే నెంబర్‌పై జిల్లా కలెక్టర్ న్యాయం చేయాలి



**తూప్రాన్ జూలై 23( జనం సాక్షి):**

మనోహరాబాద్ మండలం కొండాపూర్ శివారులో గల 144 సర్వే నెంబర్లు గత 18 సంవత్సరాల నుండి ప్రభుత్వ ఖరీఫ్ ఖాతా లావని భూమి అనుకుని ఇల్లు నిర్మించుకొని ఉన్నామని కొందరు ఎత్తులు ఈ భూమి తమది అని నోటీసులు ఇచ్చారని దీనిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని బాధితులు మన్నె ప్రశాంత్ ఆనంద్ కుమార్ రమేష్ బిక్షపతి శ్రీలత బాబు గౌడ్ శ్రీశైలం భాష సాయిబాబా తదితరులు తెలిపారు. 144 సర్వేనెంబర్ దొరలకు చెందిన భూమి అని గతంలో ప్రభుత్వ రికార్డుల్లో ఖరీ జూ ఖాతా లావని భూమి గతంలో ఉండేనని దానిని ప్రభుత్వ భూమి అనుకోని తాము 18 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నామని ఇప్పటివరకు ఎవరు గాని తమ భూమి అని ఆక్షేపణ చేయలేదని వారు తెలిపారు. 18 సంవత్సరాలుగా ఇల్లు నిర్మించుకొని ఉంటున్నామని ఇంతవరకు ఎవరు తమ భూమి అని రాలేదని ఇప్పుడు కొందరు వ్యక్తులు తాము పట్టాదారులమంటూ ఇచ్చారని దీనిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఇప్పటికిప్పుడు ఇల్లు ఖాళీ చేయాలంటే తమకు ఆత్మహత్య శరణమని వారు పేర్కొన్నారు.



## సంగారెడ్డిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాలు

**సంగారెడ్డి, జులై 23 (జనం సాక్షి)**

సంగారెడ్డిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకలు ఘనంగా కొనసాగాయి. జగన్మాత, జగత్ జనని అందరిని కృపాకరుణతో దయాసాగరంలో తీరాలకు చేర్చి మానవజాతికి సుఖసంతోషాలు ప్రసాదించే కరుణామయైనా అమ్మ ఆషాఢమాసా బోనాల పండుగతో అనుగ్రహం వెల్లివిరిసిన వేళా, ఆకాశం ద్వారా చిరు జల్లులరూపంలో అనుగ్రహించిన తల్లి కరుణ నిజంగా ఒక అద్భుతమని నిర్వాహకులు తెలిపారు. బోనాల వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి, అయన సతీమణి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నిర్మలాజగ్గారెడ్డి, కూతురు జయారెడ్డి బోనమెత్తి, అమ్మవారికి బోనం నివేదించారు. పోతరాజుల వేషధారణ, ఇతర కళారూపాలతో జరిగిన ఈ ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణతో, ఉత్సాహంగా కొనసాగింది. పట్టణంలోని వివిధ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో బోనాలతో పాల్గొని, ఊరేగింపులో ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోతరాజులతో కలిసి కాసేపు చిందులు వేశారు. కొరడా చేతపట్టి జగ్గారెడ్డి చేసిన నృత్యం ప్రజలను విశేషంగా అలరించింది.



## కొల్చారం జైనాలయంలో చతుర్మాస దీక్షలు

**కొల్చారం జూలై 23 (జనం సాక్షి)**

మండల కేంద్రమైన కొల్చారంలోని జైన దిగంబర క్షేత్రం 23వ తీర్థంకరుడైన పార్శ్వనాథ స్వామి జైనాలయంలో ఇటీవల చతుర్మాస దీక్షలు నిర్వహించడానికి వచ్చిన ఆచార్య అంతర్మణ 108 ప్రసన్నసాగర్ ముని మహారాజ్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తన పుట్టినరోజు సందర్భంగా ప్రసన్న సాగర్ ముని మహారాజ్ ఆలయ ప్రాంగణంలోని గోశాలను సందర్శించి ఆవులకు ఆహార పదార్థాలు తినిపించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా వచ్చిన భక్తులను ఆశీర్వదించారు. భక్తులు మేళ తాళాలతో, ఆటపాటలతో స్వామి వారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నవదుర్గ రైస్ మిల్ స్టాక్‌ను తనిఖీ చేసిన అధికారులు

**తూప్రాన్ జూలై 23( జనం సాక్షి):**

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్ శివారులో నవదుర్గ రైస్ మిల్లు ఆర్డీవో జై చంద్ర రెడ్డి తహసీల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిలువ ధాన్యం బస్తాలను తనిఖీ చేశారు. రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని చేసి ప్రభుత్వానికి అప్పగించాలని ధాన్యాన్ని ఇచ్చామని ధాన్యం నిలువ స్టాక్ ను తనిఖీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. తనిఖీ ప్రోగ్రాం సీఐ కృష్ణ ఎస్ఐ శివానందం రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు

**తూప్రాన్ జులై 23( జనం సాక్షి)**

తూప్రాన్ పట్టణంలోని ఎరువులు దుకాణాలపై జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్ తో పాటు దుకాణంలో ఉన్న నిల్వ ఎరువులను ఆయన తనిఖీ చేశారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎరువులు సరఫరా చేయాలని సూచించారు. రైతులకు సరిపడా ఎరువులు సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగమల్లు తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా ముదిరాజ్ సంఘం బోనాల ఉత్సవాలు

**జోగిపేట, జులై 23 (జనంసాక్షి)**

ఆషాడ మాసం బోనాల పండుగను పురస్కరించుకొని అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని తూర్పు గౌని ముదిరాజ్ సంఘం బోనాలు మంగళవారం నాడు మున్సిపల్ 17వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగాయి. పోతరాజుల విన్యాసాలు శివసత్తుల పూనకాలు బ్యాండ్ మేళాలతో తీన్మార్ స్టెప్పులతో పట్టణము మారు మ్రోగింది, ముదిరాజ్ సంఘం నుండి ప్రారంభం అయినా బోనాలు క్లాక్ టవర్ గౌని చౌరస్తా పోచమ్మ టెంపుల్ వరకు అంగరంగ వైభవంగా తీశారు, ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు మాజీ మార్కెట్ చైర్మన్ డి బి నాగభూషణం ముదిరాజ్ సంగం నాయకులు చాపల వెంకటేశం ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ సమావేశాలను సందర్శించడానికి డిల్లీకి వెళ్లిన బిజెపి నాయకులు

**కృష్ణ జులై 23 (జనం సాక్షి)**

కృష్ణ, ఉమ్మడి మాగనూరు మండల బిజెపి నాయకులు ఢిల్లీ లో పార్లమెంట్ సమావేశాలను సందర్శించడానికి మంగళవారం ఉదయం ఉమ్మడి మాగనూరు నుండి శంషాబాద్ విమానాశ్రయంకు చెరుకొని అక్కడి నుండి డిల్లీకి బిజెపి నాయకులు బయలుదేరారు. మహబూబ్నగర్ పార్లమెంట్ ఎంపీ డీకే అరుణమ్మ గెలుపు పొందిన తర్వాత మొట్ట మొదటిసారిగా ఢిల్లీకి వెళుతున్నాము అని బిజెపి నాయకులు అన్నారు. పార్లమెంట్లో మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ మాట్లాడేది పార్లమెంట్లో దగ్గరుండి చుస్తామని అన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కే.సోమశేఖర్, కల్లూరి నాగప్ప, ఈ.అశోక్, కే.రాజు, పి.శేఖర్, కె.కృష్ణయ్య, కే.తిమ్మప్ప, జి.శ్రీనివాసులు, కే.కనకరాజు, జి.నారాయణ, ఈ. జనార్ధన్ గౌడ, నల్లే. నరసప్ప, యు. లక్ష్మణ్, ప్రతాప్ రెడ్డి, దండు రాఘవేంద్ర, జయనందరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి , పి.భరత్ కుమార్, యు. శ్రీకాంత్, మొత్తం 19 మంది బిజెపి నాయకులు బయలుదేరారు.

# యూనివర్సిటీలలో వీసీలను వెంటనే నియమించాలి

### ఏబీవీపీ పాలమూరు యూనివర్శిటీ శాఖ అధ్యక్షులు కృష్ణకుమార్ డిమాండ్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

తెలంగాణలోని అన్ని యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న వీసీ పోస్టులను వెంటనే నియమించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పాలమూరు యూనివర్సిటీ శాఖ అధ్యక్షులు కృష్ణకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం యూనివర్సిటీ గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కృష్ణ కుమార్ మాట్లాడుతూ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పాలమూరు యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, నీళ్లు, నిధులు, నియామకాలు అనే ముఖ్య ఉద్దేశ్యంతో ఎన్నో రకాల ఉద్యమాలు చేసి, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ఏ విధంగా అయితే విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందో, అదేవిధంగా నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. విద్యా వ్యవస్థ పై బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును ఆయన ఖండించారు. యూనివర్సిటీలలో గత మే నెలలో ముగిసిన వీసీల పదవి కాలం తరువాత కేవలం ఒక నెలలోనే కొత్త వీసిలను నియమిస్తామని చెప్పిన సిఎం రేవంత్ రెడ్డి మూడు నెలలు గడుస్తున్నా వీసీలను నియమించక పోవడం బాధాకరమన్నారు. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న వీసీలను వెంటనే నియమించాలని, ఖాళీగా ఉన్న అన్ని రకాల బోధన మరియు బోధనేతర సిబ్బందిని సైతం వెంటనే నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పాలమూరు యూనివర్సిటీ శాఖ కార్యదర్శి శివ మాట్లాడుతూ రాష్ట్రంలోని యూనివర్సిటీలలో ఉన్నా అన్ని రకాల సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను వెంటనే రెగ్యులర్ కోర్స్ లుగా మార్చాలని , ఇష్టా రాజ్యంగా పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలని, లేదా పెంచిన ఫీజులకు అనుగుణంగా ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలన్నారు. అనంతరం యూనివర్సిటీ శాఖ





కార్యవర్గ సభ్యులు శివ ప్రసాద్, ఆదిత్య లు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 25 వేల ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలోని విద్యార్థులు అనేక సమస్యలతో ఎన్నో రకాల ఇబ్బందులకు గురవుతున్నారని, అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ జైపాల్, జాయింట్ సెక్రటరీ బాల శివ సాయి, సోషల్ మీడియా కన్వీనర్ నీరేశ్, సతీష్, కృష్ణ కుమార్, వేణు, సతీష్, కేశవులు, సందీప్, పాల్గొన్నారు.

# పేట డిపోలో ఘనంగా ప్రగతి చక్రం అవార్డుల కార్యక్రమం

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట డిపో , కోస్గి డిపోకు సంబంధించి జూన్ నెలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డుల కార్యక్రమం మంగళవారం నారాయణపేట డిపోలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఆర్టీవో జి మెగా గాంధీ హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్టీవో మాట్లాడుతూ సంస్థలో మహాలక్ష్మి స్కీం ఆములు జరిగిన తర్వాత సంస్థకు మహిళా ప్రయాణికుల సంఖ్య బాగా



పెరిగినందున మీరు పురుష ప్రయాణికులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. డియం సుధా మాట్లాడుతూ లక్షే లక్ష్యంలో పొందు పరచిన సర్వీస్ లక్ష్యం సాధించాలని కోరారు. ఆర్టిఓతో ప్రగతి చక్రం అవార్డులు లక్షే లక్ష్యంలో భాగంగా జరిగిన ఆట పోటీలలో విజయం సాధించిన విజేతలకు బహుమతులు ప్రధానం, లక్ష్య లక్ష్యంలో భాగంగా ఏప్రిల్ మే జూన్ నెలలలో టార్గెట్ క్యాష్ తెచ్చిన డ్రైవర్ కండక్టర్లకు క్యాష్ అవార్డ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ చంద్రనాయక్ టిఐ 2 శ్రీశైలమ్మ ట్రాఫిక్ సిబ్బంది మెకానికల్ సిబ్బంది ఆఫీస్ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**మల్దకల్ జులై 23 (జనంసాక్షి)**

మండలపరిధిలోని తాటికుంట ఎంపిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుల బృందం ఘనంగా మంగళవారం సన్మానం చేశారు.గత 8 సంవత్సరాల నుంచి పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల పదవ తరగతి కావడానికి,విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేసిన పాల్వాయి లక్ష్మీనారాయణను గ్రామ ప్రజలు,పెద్దలు యువకులు ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల శ్రీనివాసులు,పాల్వాయి లక్ష్మీనారాయణ, గోవర్దన్ గౌడ్, లక్ష్మయ్య, గీత, రాంగోపాల్, ఉష, రవి తదితరులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ హెడ్మాస్టర్ పిసి కృష్ణ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## రెవిన్యూ ఉద్యోగికి ఘనంగా సన్మానం

**మల్దకల్ జూలై 23 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం రెవిన్యూ ఉద్యోగి బదిలీపై అలంపూర్ కు వెళుతున్న సందర్భంగా తాసిల్దార్ సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జుబీర్ మైనుద్దీన్ బదిలీ పై వెళుతున్న రెవెన్యూ ఉద్యోగి బాలసుబ్రమణ్యంకు పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపతాసిల్దార్ ఝాన్సీరాణి,సీనియర్ అసిస్టెంట్ అశోక్,ఆర్ఐ మద్దిలేటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హామీలు విస్మరించిన కాంగ్రెస్

### షేక్ జహంగీర్,వక్స్ ఆస్తుల పరి రక్షణ కమిటీ సభ్యులు

**వనపర్తి జూలై 23 (జనం సాక్షి)**



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజల సంక్షేమం కొరకు పనిచేస్తామని చెప్పిన కాంగ్రెస్ వాటిని తుంగలో తొక్కి పేద ప్రజలను పట్టించుకోవడం లేదని వక్స్ ఆస్తుల పరి రక్షణ, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నేత షేక్ జహంగీర్ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని నమ్మించి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక వారి ఊసేత్తకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులను గుర్తించి ప్రతిపాదన పంపాలని, అలాగే త్వరగా లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలను నిర్మించాలని, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెంచుతామని చెప్పిన పెన్షన్ వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

## విభజన హామీల అమలుకు మళ్ళీ మొండి చెయ్యి

వనపర్తి ,జూలై 23 (జనంసాక్షి):
పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల రాజకీయ పార్టీలే కాకుండా వివిధ వర్గాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రానికి కోడలైన కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలమ్మ తెలంగాణ పట్ల సవతి తల్లి ప్రేమను ప్రేమను చూపారని పలువురు విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీల ఊసెత్తక పోవడం బాధ్యతా రాహిత్యమని, 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించినప్పటికి తెలంగాణకు మొండి చెయ్యి చూపారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం అంటూ ప్రస్తావిస్తున్నారని, కాని తెలంగాణ పేరును ఎత్తకుండా ఈ ప్రాంత ప్రజల పట్ల అధికార బీజేపీకున్న వ్యతిరేక భావాన్ని తెలియజేస్తుందని పలువురు అభ్యంతరం తెలుపుతున్నారు. రూ. 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారని ,కాని తెలంగాణకు కేటాయించింది శూన్యమని, కేంద్ర బడ్జెట్ పై ఆగ్రహావేశాలు ప్రదర్శిస్తున్నారు .ములుగు యూనివర్సిటీకి అదనపు నిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ,కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదని, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇచ్చే అంశం పట్ల ఎలాంటి ప్రస్తావన చేయకపోవడం శోచనీయమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్లో తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు, బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఒక్క మాట కూడా మాట్లాడ లేదన్నారు. ఏదేమైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు బడ్జెట్ లో ప్రతి సారి అన్యాయమే చేస్తున్నదని, పలువురు విద్యావంతులు మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### తెలంగాణకు తీరని అన్యాయం

**ఎండి. జబ్బార్, సీపీఎం జిల్లా కార్యదర్శి**

కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కార్ తెలంగాణకు తీరని అన్యాయం చేసింది. ఇద్దరు కేంద్ర మంత్రులు జి .కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సహా ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తగిన వాటాను పొందడంలో విఫలమయ్యారు.



### సంక్షేమ పథకాల్లో వాటాకు మొండి చెయ్యి

**ఎంఎ ఖాదర్ పాష టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు**

తెలంగాణ రాష్ట్రానికి వనరులు, సంక్షేమ పథకాల్లో వాటా దక్కకుండా చేసిన కేంద్ర బడ్జెట్ తీవ్ర నిరాశ కలిగించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం' పేరుతో ప్రత్యేక అధ్యాయాన్ని పొందుపరిచారు, కానీ మొత్తం ప్రసంగంలో మంత్రి తెలంగాణ అనే పదాన్ని ఎక్కడా ప్రస్తావించలేదు.



### రాజకీయ ప్రేరేపిత బడ్జెట్

**వాకిటి శ్రీధర్, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి**

ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైన బడ్జెట్. ప్రజల కోసం ప్రవేశపెట్టినది మాత్రం కాదు. బీజేపీ కేవలం తన మిత్రపక్షాలు, జేడీయూ, టీడీపీలను ప్రసన్నం చేసుకునేందుకే రూపొందించిన బడ్జెట్ .తెలంగాణకు నిధులు సాధించడంలో రాష్ట్ర బీజేపీ కేంద్ర మంత్రులు ఎంపీలు ఘోరంగా విఫలం అయ్యారు.



# పెబ్బేరు ఆ(నా)రోగ్య కేంద్రమా..!




### శిథిలావస్థలో భయం భయంగా 6 నెలలుగా డాక్టర్లు లేరు..

**పెబ్బేరు జూలై 23 (జనం సాక్షి)**
పెబ్బేరు జాతీయ రహదారిపై గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రస్తుతం అనారోగ్య కేంద్రంగా మారింది. సుమారు 6 నెలలు కావస్తున్నా డాక్టర్ లేకపోవడం మరి విడ్డూరం. ప్రస్తుతం పల్లె డాక్టర్లు ఉన్నప్పటికీ వారు సబ్ సెంటర్లకే పరిమితం. వర్షాకాలం కావడంతో రోగులు వివిధ రోగాలతో బాధపడుతూ వచ్చేవారు సంఖ్య పెరుగుతున్నప్పటికీ, స్టాఫ్ నర్స్ లో ఏఎన్ఎం లే రోగుల పాలిట దేవులయ్యారు. గతంలో పానగల్ పిహెచ్సి నుండి డాక్టర్ రాకేష్ రెడ్డి డిప్యూటేషన్ పై వచ్చి కొంతకాలం విధులు నిర్వహించారు. ఆ తర్వాత కడుకుంట్ల పిహెచ్సికి బదిలీ అయ్యారు .నాటి నుండి నేటి వరకు ఆసుపత్రి అయోమయం జగన్నాథంగా మారింది.. ఒకపక్క ప్రభుత్వాలు ప్రైవేటు ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను మారుస్తామని చెబుతున్నప్పటికీ ఆచరణాల్లో అంత శూన్యమే అనిపిస్తుంది.. అసలే వర్షాకాలం కావడంతో పరివాహక ప్రాంతాల్లో అంటూరోగాలు ప్రభలే ప్రమాదం ఉంది., ప్రస్తుతం పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 6 పడకలుగా కొనసాగుతుండగా. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలు 6 నుంచి 30 పడకలకు విస్తరించినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది.



### పైన పటారం..?

ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిస్థితి పైన పటారం లోన లొటారం అన్న చందంగా ఉంది. వర్షాకాలం కావడంతో మొత్తం గదులు అన్ని పై పెచ్చులు ఉడి, గోడల నుంచి వర్షం నీరు కారుతుంది. రాత్రి వేళలో పనిచేసే డ్యూటీ సిబ్బంది ఏ క్షణం ఏమి జరుగుతుందో అన్న భయం నెలకొంది. క్షణక్షణం భయం భయంగా ఆసుపత్రి వాతావరణం కనిపిస్తుంది.. ఆసుపత్రిలో సిబ్బంది ఉన్నప్పటికీ, ప్రధానంగా డాక్టర్లు లేకపోవడం ఏమిటని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూతన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. శిథిలావస్థలో ఉన్న కొంతమేర భవనాన్ని కూల్చివేశారు. వీటి కోసం లక్షల్లో నిధులు కేటాయించడం జరిగింది .అంతలోనే ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడం జరిగింది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా సమస్యలతో ఆరోగ్య కేంద్రం కొనసాగుతుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇద్దరు డాక్టర్లు నియమించి వైద్య సేవలు అందించాలని, ప్రజలు కోరుతున్నారు. జాతీయ రహదారిపై ఉన్నటువంటి ఆసుపత్రి పై చిన్నచూపు చూడడం సరికాదని, ప్రస్తుత వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజల ఆకాంక్షిస్తున్నారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ ఆర్సీ జూలై 23(జనంసాక్షి):**
తిమ్మాజిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని మంగళవారం అకస్మిక తనిఖీ చేసిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కార్యాలయంలోని ప్రజా పాలన దరఖాస్తుల దారులు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పొందేందుకు లబ్ధిదారుల దరఖాస్తుల సవరణ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన దరఖాస్తులలో తప్పులు దొర్లిన అర్హులైన లబ్ధిదారులను అసౌకర్యాలకు గురి చేయకుండా తప్పులను సరిచేసి ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన సవరణ కేంద్రం వద్ద లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలకు పరిష్కారం కాకుంటే నేరుగా తనను కలవచ్చని కలెక్టర్ లబ్ధిదారులకు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీడీవోను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం తిమ్మాజీపేట రైతు వేదికలో కొనసాగుతున్న రుణమాఫీ సమస్యల పరిష్కార కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడికి వచ్చిన రైతులకు రుణమాఫీ ఎందుకు జరగలేదో వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట తిమ్మాజీపేట తాహసిల్దార్, జీకే మోహన్, ఎంపీడీవో లక్ష్మీదేవి, మండల వ్యవసాయ అధికారి కమలేశ్వర్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సన్మాన సమ్మేళనం

**మక్తల్ జూలై 23 (జనంసాక్షి)**
మక్తల్ మండలంలోని గుల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో గతంలో పని చేసినటువంటి ఉపాధ్యాయులు బి.సృజన యన్.రాంగోపాల్‌కి గ్రామ ప్రజలు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సన్మాన సమ్మేళన కార్యక్రమం చెపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ... విద్యార్థులందరూ చక్కగా చదువుకొని ఉన్నత విద్యనభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయిలో ఎదగాల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ యల్.పల్లవి, మాజీ సర్పంచ్ కళావతి, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు చంద్రకళ, ఆశా కార్యకర్త సుజాత, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించిన శిక్షణ కలెక్టర్ గరీమా నూరుల్లా

**మఖ్తల్ జూలై 23 (జనంసాక్షి)**
శిక్షణ కలెక్టరు గరీమా నూరుల్లా ఐఏఎస్ మక్తల్ మండలంను సందర్శించారు. మండలంలో అమలవుతున్న పథకముల గురించి యంపీడీవో, యంపీఓ లతో చర్చించినారు. అనంతరం మక్తల్ మండల పరిధిలోని టేకులపల్లి , జక్లేర్, గుడిగండ్ల గ్రామ పంచాయతీని సందర్శించి గ్రామ పంచాయతీలోని రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి,మొక్కలు నాటడం జరిగింది. అనంతరం గుడిగండ్ల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంను సందర్శించి రోగులకు అందుతున్న వైద్యమును గురించి డాక్టర్ తో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యంపీడీవో గోవిందరావు, యంపీఓ రహమతుద్దీన్ తదితరులు పాల్గొన్నారు





## అవిశ్రాంతంగా సేవలను అందించాలి

**పెబ్బేరు జూలై 23 (జనం సాక్షి)**

ప్రమాదానికి అవిశ్రాంత సేవలను అందించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు గంధం బాలస్వామి కోరారు. మంగళవారం పెబ్బేరు పురపాలక పరిధిలో విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గానికి సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, జీవన విధానంలో ఆ రోజుల్లో ఆరోగ్యం క్రమశిక్షణ అలవాటు చేసుకున్నామని, ప్రస్తుత సమాజంలో అవి కరువయ్యాయని అవేదన వ్యక్తం చేశారు, మొక్కై వంగనిది మానై వంగునా అన్న చందంగా సమాజాన్ని తీర్చే దిద్దేందుకు మన వంతు సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు నూతన పెన్షన్ విధానం తదితర వాటినే ప్రభుత్వం గుర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు రంగారెడ్డి, బాలస్వామి,హరుణ్ తదితరులు పాల్గొన్నారు..

# పేదరిక నిర్మూలన లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

**బిజెపి నేత జక్కు రఘునందన్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ ఆర్సీ జూలై 23(జన్సాక్షి):**

పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలో 9 రంగాలను అభివృద్ధి పరచడమే లక్ష్యంగా వికసిత్ భారత్ లక్ష్యసాధన భాగంగా రైతు, యువజన సంక్షేమం తో పాటు గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా ఉందని బిజెపి నేత జక్కు రఘునందన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో భారత ప్రజానీకానికి ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. వ్యవసాయం అనుబంధ రంగాలను అభివృద్ధి పరిచేందుకు గతంలో కంటే అత్యధికంగా నిధులను కేటాయించడం రైతు పక్షపాతి అని మరోసారి రుజువయింది. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో గుడిసెలు ఉండరాదని లక్ష్యంతో భారీ ఎత్తున ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అత్యధికంగా నిధులను కేటాయించడం జరిగింది. విద్య నైపుణ్య అభివృద్ధికి లక్ష 48 వేల కోట్లు కేటాయించి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందన్నారు. కొత్త పన్ను విధానంతో ఉద్యోగ వర్గాలకు, టాక్స్ కట్టే వారికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. బంగారం వెండి ప్లాటినం తదితర వస్తువుల ధరలను తగ్గించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవ డంతో జరిగిందన్నారు. చిన్న వ్యాపారులను ప్రోత్సహించేందుకు చేపట్టిన ముద్ర లోన్ పథకం ద్వారా ఇచ్చే అప్పును 10 లక్షల నుండి 20 లక్షల వరకు పెంచడం అభినందనీయమన్నారు. పీఎం సడక్ యోజన ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న రహదారులను అభివృద్ధి పరచడం జరుగుతుంద న్నారు. చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించే విధంగా పథకాన్ని రూపొందించారని తెలిపారు. 9 ప్రధాన అంశాల



ఆధారంగా బడ్జెట్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు ఉద్యోగాల కల్పన నైపుణ్య అభివృద్ధి అదనపు ఉద్యోగాలను కల్పించడం ఐదేళ్లలో 20 లక్షల మందికి నైపుణ్యం కల్పించే విధంగా నిధులను కేటాయించారని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దేశంలో ప్రధాన సమస్యగా ఉన్న నిరుద్యోగ నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ బడ్జెట్లో ఉపాధి కల్పనకు పెద్ద పాత్ర కల్పించారని అన్నారు.

## ప్రజలకు పోలీస్ అధికారులు అందుబాటులో ఉండాలి

**జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు**

**గద్వాల నడిగడ్డ, జూలై 23 (జనం సాక్షి)**

జిల్లా లో ఆయా పోలీస్ స్టేషన్ ల పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రాపర్టీ కేసులలో అలసత్వం చూపకుండా నిర్దిష్ట సమయంలో చేదించాలని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి . శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ హాల్ లో జిల్లాలోని పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా ముందుగా జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లలో ఈ నెలలో జరిగిన నేరాల వివరాలు, అందుకు గల కారణాలు, కొత్త చట్టాల ప్రకారం ఆయా సెక్షన్ ల క్రింద నమోదు అవుతున్న కేసుల వివరాలను జిల్లా ఎస్పీ




పోలీస్ స్టేషన్ ల వారిగా పరిశీలించారు. నమోదు అయిన సూసైడ్ కేసులలో సూసైడ్ చేసుకోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రాపర్టీ కేసులు జరిగేందుకు అనువుగా ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి నేరాలు జరుగకుండ తగు చర్యలు తీసుకోవాలని , ఛేదించిన ప్రాపర్టీ కేసులను వెంటనే చేధించాలని, అందుకు అవసరమైన ప్లాన్ ఆఫ్ యాక్షన్, సమాచార సేకరణ ద్వారా నిందితులను గుర్తించి పెండింగ్ లో ఉన్న ప్రాపర్టీ కేసులను చేదించాలని అన్నారు.నమోదు అయిన కేసులలో విచారణ జరుగుతున్న వివరాలు తెలుసుకొని ఎస్.ఓపి నీ అనుసరించి, నూతన స్కిల్స్ ను ఉపయోగించి పారదర్శకంగా విచారణ చేయాలని తద్వారా మంచి ఫలితాలు రాబట్టగలమని అధికారులకు సూచించారు. చార్జీ షీట్ కు అవసరమైన ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్, మెడికల్ సర్టిఫికెట్స్ పెండింగ్ లేకుండా తెపించుకోవాలని, మహిళల మిస్సింగ్ కేసులను వెంటనే చేదించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ కె.గుణ శేఖర్,డి.ఎస్పి కె.సత్యనారాయణ, గద్వాల, ఆలంపూర్, శాంతి నగర సిఐలు బీమ్ కుమార్, రవి బాబు,టాటా బాబు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, డీసీఆర్బీ, సిబ్బంది, ఐటీ సెల్, సిబ్బంది ఉన్నారు.



## స్మిత సబర్వాల్ వ్యాఖ్యలు సరికాదు

**వికలాంగులకు క్షమాపణ చెప్పాలి**

**బీఎస్పి మండల అధ్యక్షుడు బొల్లి కురుమయ్య**

**చిన్నంబావి జూలై 23 (జనం సాక్షి)**

చిన్నంబావి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి ఎస్ పి మండల అధ్యక్షుడు బొల్లి కుర్మయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సర్వీసు ఉద్యోగాలలో వికలాంగుల కోటపై స్మిత సబర్వాల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రతిభ అనేది ఎవరి సొంతం కాదని వైకల్యాలు శక్తి సామర్థ్యాలు మేధాశక్తిపై ప్రభావం చూపబోవు అని స్పష్టం చేసింది. స్మిత సబర్వాల్ ఓ ఐఏఎస్ అధికారిగా వికలాంగులపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆమె స్థాయిని ఆమెనే తక్కువ చేసుకుందని బి.ఎస్.పి మండల అధ్యక్షుడు బొల్లి కురుమయ్య ఒక ప్రకటనలో విమర్శించారు. అనేకమంది సివిల్ సర్వెంట్లు రాజకీయవేత్తలు డాక్టర్లు వారి వారి రంగాలలో తమ శక్తి సామర్థ్యాలను చాటుతూ ఉన్నత స్థాయి సేవలందిస్తున్నది. వాస్తవం మన కండ్ల ముందు ఉంది అని తెలిపారు. వికలాంగుల మనోభావాలను దెబ్బతీసేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన స్మిత సబర్వాల్ ఆ మాటలను వెనకకు తీసుకొని వికలాంగులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పానగల్ మండల అధ్యక్షుడు అంజి, వీపనగండ్ల మండల ఉపాధ్యక్షుడు ప్రశాంత్, కదిరపాడు మధు, విధాత పాల్గొన్నారు.

## కళాశాల హాస్టల్‌లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

దేవరకద్ర నియోజకవర్గంలోని ఎస్సీ, బీసీ కళాశాల హాస్టల్ లను ఏర్పాటు చేయాలని దేవరకద్ర నియోజవర్గ శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డికి మంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) జిల్లా కార్యదర్శి సీతారాం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీతా రాం మాట్లాడుతూ దేవరకద్ర నియో జకవర్గ కేంద్రంలో ప్రతి సంవత్సరం పదో తరగతి పూర్తి చేసుకొని వందలాది మంది విద్యార్థులు ఇక్కడ కళాశాల హాస్టల్స్ లేకపోవడంతోపై చదువుల కొరకు మహబూబ్ నగర్, హైదరాబాద్ వెళ్లాల్సిన స్థితి ఏర్పడిందని, దీంతో ఈ ప్రాంత విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంత, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లలేక వారి చదువులను మధ్యలోనే ఆపేసి వలసలు కూలీలకు వెళ్తున్న పరిస్థితి ఏర్పడిందని, కాబట్టి దేవరకద్ర నియోజకవర్గంలో ఎస్సీ, బీసీ బాలిక బాలుర కళాశాల హాస్టల్‌లను నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేవరకద్ర, కౌకుంట్ల, చిన్నచింత కుంట మండలాలకు సంబంధించిన విద్యార్థులు ఇక్కడేపై చదువులు చదువుకునే అవకాశం ఉంటుం దని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డిని కోరామని, దీంతో ఆయన సానుకూల ంగా స్పందించి ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారని సీతారాం తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా కోశాధికారి శివకుమార్, శ్రావణ, కృపాకర్ పాల్గొన్నారు.

## విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి

**ఉప్పునుంతల జూలై 23 (జనం సాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యమే ప్రత్యేక లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలానికి ఒక ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ కట్టాలని ఉద్దేశంతో అడుగులు ముందుకు వేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు కావాల్సిన అతి ముఖ్యమైన విద్య వైద్యంపై రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రత్యేక దృష్టి పెట్టారని వారన్నారు. అందులో భాగంగానే మంగళవారం మండల పరిధిలోని రావిచెడు గ్రామంలో రెవెన్యూ అధికారులతో స్థలం పరిశీలించరని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా నాయకులు నరసింహారెడ్డి, నరసింహ రావు, అచ్చంపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ శేఖర్ గౌడ్, కట్ట శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి గ్రామ నాయకులు గ్రామ అధ్యక్షుడు ఆనంద్ మల్లయ్య, సాయిబాబు, బాలు నాయక్, శ్రీను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**




రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని మంగళవారం సాయంత్రం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సావర్కర్ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు మాట్లాడుతూ వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగా అవకాశం ఉంటుంది అని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించడం జరుగుతుంది అని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏకువ ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు నరేష్, గోవింద్ రెడ్డి, వాహనదారులు తది తరులు పాల్గొన్నారు.